## స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో ఘనంగా సైన్స్ దినోత్సవం



యాడికి, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్మెంట్ నాగేంద్ర మాట్లాడుతూ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ తో ఫిజిక్స్ లో ఎన్నో మార్పులు, అభివృద్ధి జరిగిందని తెలిపారు. 1928 ఫిబ్రవరి 28న సివి రామన్ రామన్ ఎఫెక్ట్ అనే సిద్ధాంతాన్ని వెలువరించారని తెలిపారు. సివి రామన్ తన పరిశోధన ఫలితాన్ని ధ్రువపరచిన రోజు ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించిందని, రామన్ ఎఫెక్ట్ కు 1930లో నోబెల్ బహుమతి వచ్చిందని తెలిపారు. 1954 సంవత్సరంలో భారత ప్రభుత్వం సి.వి.రామన్ను భారతరత్న అవార్డుతో సత్కరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టార్ పారడైజ్ హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు జ్ఞానేశ్వరీ, రూప, కుమారి, మహేష్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో వేములపాడు గ్రామంలో నివాసముంటున్న చాకల ఓబులేసు, భార్య లక్ష్మీదేవి వారి కుమారుడు ప్రసాద్, కూతురు ఐశ్వర్య వీరి కుటుంబము తమ కుమారుడు ప్రసాద్ 26వ పుట్టినరోజు శుభ సందర్భంగా అగాపే ఆశ్రమంలో ఉన్న వారందరికీ భోజనాలు సిద్ధపరచి అన్నదానం మరియు బిస్కెట్లు ఏర్పాటు చేశారని ఆశ్రమ నిర్వాహకుడు బత్తుల ప్రసాదు తెలిపారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాఘ పురాణం చదివిన వడ్డే పెద్దన్నకు సన్మానం



యాడికి, ఫిబ్రవరి 28 (అనంతప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి ఆలయంలో మాఘమాసం నెల రోజులు మాఘపురాణాన్ని భక్తులందరికీ అర్థమయ్యే విధంగా మాఘపురాణాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వడ్డే పెద్దన్నకు శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డే పెద్దన్న మాట్లాడుతూ తెలుగు పంచాంగం ప్రకారం సంవత్సరంలోని 12 నెలలకు ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని వాటిల్లో ముఖ్యంగా కార్తీకం మాఘమాసం మరింత విశిష్టమైనవని కార్తీక మాసం దీపాలకు దీపారాధనలకు ప్రసిద్ధి అయితే మాఘమాసం పవిత్ర స్నానాలకు ప్రసిద్ధి అని, మాఘ మాస విశిష్టత తెలియచేసే మాఘ పురాణం నిత్య పారాయణగా చదువుకోవాలని శాస్త్రం చెబుతుందని, కావునా ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా భక్తి భావంతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, తనికంటి ప్రసాద్, తనకంటి శరత్, చెన్నా శ్రీనివాసులు, తిరంపురం లక్ష్మయ్య, కరెంటు జనార్ధన, వెంకటరాముడు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకోండి
## టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు



యాడికి, ఫిబ్రవరి 28 (అనంతప్రభ)

యాడికి మండలంలో సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారు ప్రభుత్వ ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలని యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, రేషన్ కార్డు, స్థలానికి సంబంధించిన పత్రాలు, తదితర వాటిని సంబంధిత సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు మార్చి ఏడవ తేదీ లోపల అందచేయాలని, గతంలో ఇల్లు మంజూరైన వారు ఇప్పుడు అనర్హులని తెలిపారు

## శ్రీ విజయాంబికా భైరవ లింగేశ్వర స్వామి ఆలయంలో శయనోత్సవం



యాడికి, ఫిబ్రవరి 28 (అనంతప్రభ)

యాడికి మండల కేంద్రంలోని కొండమీద వెలసిన శ్రీ విజయాంబికా భైరవ లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకల అనంతరం శుక్రవారం శివపార్వతులకు అర్చకులు, ఆలయ కమిటీ మరియు భక్తుల ఆధ్వర్యంలో పుష్పోత్సవాన్ని నిర్వహించారు, అనేక రకాల పుష్పాలతో స్వామి అమ్మవార్లను అలంకరించి, ఏకాంత సేవ నిర్వహించి శయనోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు

## సూపర్ సిక్స్ హామీలకు 'చిల్లు'
## రాష్ట్ర బడ్జెట్‌పై వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2025 - 2026 వార్షిక బడ్జెట్ అంతా అంకెల గారడి'అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. మరోసారి చంద్రబాబు తన మోసపూరిత నైజాన్ని చాటుకుంటూ సూపర్‌సిక్స్ హామీలకు 'చిల్లు' పెట్టారని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని చెబుతూనే బడ్జెట్‌లో కేటాయింపులు మాత్రం అరకొరగా చేశారన్నారు. ఈ రెండు పథకాల్లోనూ భారీగా లబ్ధిదారులను కోత పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆడబిడ్డ నిధి కింద 19 ఏళ్ల నుంచి 50 ఏళ్లలోపు మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు. ప్రజలు ప్రశ్నిస్తారేమోనన్న భయంతో కంటితుడుపుగా బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు స్పష్టమవుతోందన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల ప్రసంగం అంతా ఆత్మస్తుతి, పరనిందలా సాగిందని అన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను పొగడడానికే ఆయన పరిమితం అయ్యారన్నారు. అధికారం కోసం ఎన్నికల ముందు ఓట్లు వేయించుకున్న చంద్రబాబు.. ఏరుదాటాక తెప్ప తగలేసిన చందాన వ్యవహరిస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రస్తావన చేయలేదని, బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ఊసే మరచిపోయారని మండిపడ్డారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే యోగం ఈ ఏడాది కూడా లేనట్టేనని ఎద్దేవా చేశారు. రైతులు, మహిళలు, యువత, ఉద్యోగస్తులకు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో జగన్ కన్నా ఎక్కువ సంక్షేమం అందిస్తామని నమ్మించి ఓట్లేయించుకున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు చివరకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయలేని పరిస్థితికి వచ్చారని, ఇది పేదల వ్యతిరేక బడ్జెట్ అని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం..



పామిడి, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

పామిడి మండల కేంద్రం లోని ట్రినిటీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరపడం జరిగింది. ఈ క్యాక్రమనికి ముఖ్య అతిధిగా ట్రినిటీ స్కూల్ కరస్పాండెంట్ ఆర్థర్ లూయిస్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభతో ఎన్నో వైజ్ఞానిక ప్రదర్శనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఎన్నో అద్భుతాలు చేయవచ్చు అని, సైన్స్ ద్వారా విద్యార్థులలో ప్రతిభను మెరుగుపరుస్తామని, 2011-12 వ బ్యాచ్ కు సంబంధించిన 10వ తరగతి తమ పాఠశాలలో చదివిన విద్యార్థి ఎర్రి స్వామి డిఆర్డిఎ లో సైంటిస్ట్ గా పని చేస్తున్నారని అందుకు మాకు చాలా సంతోషంగా ఉందని, గర్వించదగ్గ విషయమని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు మెరుగైన ప్రతిభతో వైజ్ఞానిక ప్రదర్శనలు చాలా అద్భుతంగా చేశారని అందుకు గాను విద్యార్థుల ప్రతిభను గుర్తించి బహుమతులు ఇవ్వడం జరిగిందని, ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినులు మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఆర్థర్ లూయిస్, ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..


## కొర్రకోడు జడ్.పి.హెచ్ స్కూల్ నందు
## 10 వ తరగతి విద్యార్థినిలకు అల్పాహారం అందజేత




కూడేరు, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

కుడేరు మండలం కొర్రకోడు గ్రామంలో శుక్రవారం రోజున రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మరియు ఉరవకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు పదవ తరగతి విద్యార్థి, విద్యార్థినిలకు సాయంత్రం అల్పాహారాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ స్కూల్ నందు విద్యనభ్యసిస్తున్న విద్యార్థి, విద్యార్థినిలు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉపాధ్యాయులు నేర్పించి పాఠ్యాంశాలను అవగాహన చేసుకుని జరగబోవు పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి స్కూల్ కు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ గాయత్రి , ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి తో పాటు తెదేపా నాయకులు ఈడిగ రామ్మోహన్ గౌడ్, ఈడిగ ఆంజనేయులు, నందీశ్వర్, ఆర్కె. లోకేష్ , బూదిగిమ్మ అంజి, రామకృష్ణ , ధనంజి , దాసరి బోదిగిమ్మ , ఏకల ప్రకాష్ , ప్రశాంత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ తో మహిళలకు అన్యాయం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి



కూడేరు, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

రాష్ట్ర బడ్జెట్ పై ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి శుక్రవారం రోజున ప్రెస్ మీట్ తో మాట్లాడుతూ ఎన్నికల ముందు సాధ్యం గానీ ఉచిత హామీల పథకాల పేరుతో అధికారాన్ని చేపట్టిన కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజల యొక్క ఆశలు అడి ఆశలుగా మిగిలాయని మహిళలకు, నిరుద్యోగులకు, నిరాసే మిగిలిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలకు బడ్జెట్ కేటాయింపులు పొంతన లేకుండా అరకొరగా కేటాయింపులు చేయడం చాలా దారుణమని ఉరవకొండ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈసారి ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాయలసీమకు వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కేటాయింపులు చేయకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. బడ్జెట్ అంత అంకెల గారడిగా పస లేని బడ్జెట్ గా కనిపిస్తోందని రాష్ట్ర ప్రజలు బడ్జెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నా చివరికి నిరాశ మిగిలిందని ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించి ప్రజల వ్యతిరేక బడ్జెట్ గా కనిపిస్తోందని సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా స్థాయిలో అమలు కావడం లేదని ఏర్పడిన రాష్ట్ర ప్రజల హామీలకు ఎగనామమము పెట్టేలాగా బడ్జెట్‌తోనే తేటతెల్లమైందని ఆయన అన్నారు. అన్నదాత సుఖీభవ కింద 11 వేల కోట్ల నిధులు కేటాయించాల్సిన బడ్జెట్ రాష్ట్రంలో వ్యాప్తంగా 56 లక్షల మంది రైతులు ఉండగా

కేవలం రూ.6,300 కోట్లు అరకొరగాని కేటాయించడం రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు సతమతమవుతా ఉంటే గిట్టుబాటు ధర కోసం కేవలం రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి కేటాయించడం చాల దారుణమని అదేవిధంగా తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారని మొత్తం 84 లక్షల మంది విద్యార్థులు ఉండగా వారికి కేవలం రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారని

మొత్తం మీద చూసుకుంటే రూ.3వేల కోట్ల రూపాయల మేర విద్యార్థుల సంఖ్య తగ్గించినట్లు అయిందని

మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం అనేది ఊసే లేకుండా పోయిందని రాష్ట్ర ప్రజల యొక్క భవిష్యత్తును విస్మరించినట్టుగా ఉందని కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలను ఆదుకోవడంలో విఫలమైనట్టుగా కనిపిస్తోంది మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకంతో మహిళలకు నిరాశ మిగిలిందని ఆయన వ్యాఖ్యానించారు. ఉన్నతమైన చదువులు చదువుకొన్ని నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి బడ్జెట్ లో నిరుద్యోగంలో నిరాశ్రయులుగా చేశారని మొత్తంగా చూసుకుంటే కుటుంబ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో రాష్ట్ర ప్రజలను విస్మరిచ్చినట్టుగా ఉందని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## డిప్యూటీ సీఎం పై అనుచిత పోస్టులు చేస్తున్న మహిళపై చర్యలు తీసుకోవాలి
## - జనసేన కన్వీనర్ సునీల్ కుమార్




యాడికి, ఫిబ్రవరి 28 (అనంతప్రభ)

సోషల్ మీడియాను వేదికగా చేసుకొని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారిపై పదే పదే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ఊరు చింతల గ్రామానికి చెందిన రేవతి అను మహిళపై యాడికి పోలీస్ స్టేషన్లో జనసేన మండల కన్వీనర్ సునీల్ కుమార్ తోటి జనసేన నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు, ఫేస్ బుక్ వేదికగా గబ్బర్ సింగ్ రేవతి అను ప్రొఫైల్ అకౌంట్ పేరుతో పవన్ కళ్యాణ్ ఫోటోలను మార్ఫింగ్ చేస్తూ పోస్ట్ చేయడమే కాకుండా, ఆయన గౌరవానికి భంగం కలిగే విధంగా పోస్టులు చేస్తోందని మండిపడ్డారు, పాలసీ పరమైన విమర్శలు కాకుండా ఫేస్ మార్ఫింగ్ బాడీ షేమింగ్ మరియు వ్యక్తిగతమైన విమర్శలు చేయటం వైసిపి వారికి తగదని ఇకనైనా మానుకుంటే మంచిదని హితవు పలికారు. రేవతి అను మహిళపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఐ ఈరన్న మరియు ఎస్ఐ రమణ గారికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జాకీర్, ప్రధాన కార్యదర్శులు గుండ్ల శివ, మధు ఆచారి బాబు, రాజేష్, మల్లి, నాగభూషణం తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జే.యల్.మురళీధర్ ఆధ్వర్యంలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థినులకు ఉచిత శిక్షణ



అనంతపురం, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

అనంతపురం. (అనంత ప్రభ )అనంతపురం ఈరోజు అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళి పత్రిక ముకంగా తెలుపుతూ ఇంటర్ విద్యార్థులకు శుభవార్త

అర్బన్ బ్యాంక్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా-జే.యల్.మురళీధర్ ఆధ్వర్యంలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థినులకు ఎంసెట్,నీట్ మరియు పదవ తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ, ఆర్జిటి, ఐఐఐటి కోచింగ్ సీనియర్ అధ్యాపకులచే ఉచిత శిక్షణ బాలికలకు మాత్రము ఏర్పాటు చేసివున్నారు . పేద బాలికలకు ఉచితంగా హాస్టల్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్టు జే ఎల్ తెలియజేశారు,ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నారు

ఉచిత శిక్షణ కొరకు నమోదు చేసుకోవలసిన అడ్రస్

శేఖర్ కోచింగ్ సెంటర్ జి.ఆర్.ఫంక్షన్ హాల్ ఎదురుగా మూడవ రోడ్డు అనంతపురం. 9440045441

## టీడీఎల్పీ సమావేశంలో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ



అనంతపురం, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

సీఎం చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో టీడీఎల్పీ సమావేశంలో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ గారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, రాష్ట్ర భవిష్యత్ దిశగా ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ - 2025 పై సుదీర్ఘంగా చర్చించి, ఉత్తమ ప్రణాళికలు రూపొందించారు. ఈ బడ్జెట్ ప్రజల కోసమే, రాష్ట్ర ప్రగతికోసమే రూపొందించబడినదని, సీఎం చంద్రబాబు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందబోతోందని తెలిపారు.

## బాధితున్ని పరామర్శించిన వైఎస్ఆర్సిపి నాయకులు..




పామిడి, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

గుంతకల్ పట్టణం పులగట్టపల్లి పెద్ద తండా కు చెందిన తిరుమల నాయక్ తండ్రి గురువారం రోజున ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది..పోస్టుమార్టం నిమిత్తం పామిడి మండలం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు రావడం జరిగింది. ఈ సందర్భంగా పామిడి పట్టణానికి చెందినటువంటి వైఎస్ఆర్సిపి నాయకులు స్వామి నాయక్ ను పరామర్శించడం జరిగింది. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు మీసాల రామచంద్ర, పామిడి సూరి , సాకే ఓబులేష్, యూత్ కన్వీనర్ పెద్దకాలువ వినోద్, శివ రాథోడ్, సోషల్ మీడియా కో కన్వీనర్ పుల్లా సురేంద్ర, పాల్గొనడం జరిగింది..


## భారత రాజ్యాంగం పుస్తకాలని ఆవిష్కరించిన అనంతపురం టౌన్ డిఎస్పి వి. శ్రీనివాసరావు




తాడిపత్రి, ఫిబ్రవరి 28 (అనంతప్రభ)

సమాచారం హక్కు చట్టం పరిరక్షణ సంఘం జిల్లా ప్రెసిడెంట్ ఎ హొన్నూరప్ప, వైస్ ప్రెసిడెంట్ కోటేగంటి నబి రసూల్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా అనంతపురం టౌన్ డిఎస్పి వి. శ్రీనివాసరావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు సమాచార హక్కు చట్టం పుస్తకం ఇవ్వడం మరియు , భారత రాజ్యాంగం పుస్తకాలని ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రామలింగయ్య , జిల్లా జాయింట్ సెక్రెటరీ మనోజ్ కుమార్,పాములరాయ్ భాను ప్రకాష్, కల్చరల్ సెక్రెటరీ ఎస్ రషీద్ కార్యదర్శి రామాంజనేయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## నేటి నుండి సనప మాధవ రాజుల స్వామి బ్రహ్మోత్సవాలు



ఆత్మకూరు, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం సనప రంగంపేట గ్రామాల మధ్య కొలువుతీరిన శ్రీ మాధవ రాజుల స్వామి వారి బ్రహ్మోత్సవాలు మార్చి 1 వ తేదీ నుండి 7 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఎండోమెంట్ అధికారులుఆలయ తెలియజేశారు. మార్చి 1న చెరుకు కొలను పూజ, 2 న స్వామి వారు సనప గ్రామం నుంచి ఆలయానికి ఊరేగింపుగా వెళ్ళుట,3 న స్వామివారికి పన్నేరపు బండ్లు తిప్పుట, 4న రథోత్సవము కొలను పూజ, 5న భక్తులు స్వామి వారికి తమ కోర్కెలు నివేదించుట, 6 న స్వామి వారు గ్రామం బయట ఆలయం నుంచి గ్రామంలోకి ఊరేగింపుగా వచ్చుట, 7న సనప గ్రామంలో స్వామివారికి మారు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సనప రంగంపేట గ్రామాల మధ్య ఆలయాన్ని మదిగుబ్బ పాలచర్ల తలారులు నిర్మించినట్లు ఆలయ చరిత్ర చెబుతోంది. రాజుల వారి బ్రహ్మోత్సవాలను మదిగుబ్బ పాలచర్ల సనప రంగంపేట గ్రామస్తులు అందరూ కలిసి నిర్వహిస్తారు. భక్తులందరూ ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు.